సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 24, డిసెంబర్ 2024 పేజీలు - 8



# డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

## బందారం శ్రీనివాస్, గుట్ట డిపో మేనేజర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 24 నేడు యాదగిరిగుట్ట డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని డిపో పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమంలో డిపో పరిధిలోని ఆర్టీసీ సేవలను, ఇబ్బందులను తెలియజేయాల్సిందిగా ఆయన కోరారు. డిపో పరిధిలోని ప్రయాణీకులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి 9959226310 నెంబరుకు ఫోన్ చేసి మీ యొక్క సలహాలు, సూచనలను తెలుపాలని ఆయన కోరారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అందులో రెవిన్యూ శాఖ 36, జిల్లా పంచాయితీ శాఖ 6, హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ఫుడ్ సేఫ్టీ 1 వచ్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లడుతూ స్టేట్ ప్రజావాణిలో మన జిల్లాకి సంబంధిచిన దరఖాస్తులను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. శాఖల వారీగా పూర్తి స్టాయిలో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్లక్ష్యమైంచకుండా సర్వే పూర్తి స్థాయిలో ప్రతేక్య శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభ రాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ తప్పులు లేకుండా రూపొందించాలి

## రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషన్ బి.బాలమాయాదేవి



***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

జనవరి 1, 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దా రులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్‌లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6, 2025న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. పిడబ్ల్యుడి మార్కింగ్స్ మిగతా 2లో

# ప్రభుత్వ పాఠశాల పై నిర్లక్ష్యం

## - ప్రహరీగోడ లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

## - రెండు దశబ్దాలు దాటిన అభివృద్ధి శూన్యం






నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెపుతున్నపటికి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. మున్సిపాలిటి పరిధిలోని చింతబండ వద్ద 2000 సంవత్సరంలో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చుట్టూ ప్రహారీగోడ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లిన ఫలితం లే దని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తరగతులు నిర్వహించాలన్నా ఉపాధ్యాయులకు కష్టతరమవుతోంది. 2000 సంవత్సరంలో రాచకొండ రామారావు కుటుంబ సభ్యులు ధాతృత్వంతో ఉచితంగా పాఠశాల నిర్మాణం కొరకు స్థలం ఇవ్వగా ప్రభుత్వ నిధులతో ప్రాథమిక పాఠశాల నిర్మాణం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు కొన్ని వందల మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇచ్చి ఎందరినో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఈ పాఠశాల నేటికి అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికి చుట్టూ పక్కల పరిసరాల ప్రాంతాలైన చింతబండ, బోదయ్యగూడెం,ఎన్టీఆర్‌నగర్ నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. ప్రస్తుతం అందరూ మిగతా 2లో

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ అర్బన్, మిర్యాలగూడ డివిజన్, నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం, చిట్యాల, నార్కట్‌పల్లి, గట్టుప్పల, గుడిపల్లి, తిప్పర్తి, మాడ్గులపల్లి, వేములపల్లి, నాగార్జునసాగర్, మునుగోడు రూరల్, చండూరు రూరల్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, మునగాల, మఠంపల్లి, మేళ్ళచెరువు, హుజూర్‌నగర్, ఆత్మకూరు (ఎస్), మద్దిరాల, అర్వపల్లి, కోదాడ రూరల్, అనంతగిరి, తుంగతుర్తి రూరల్.

యాదాద్రిభువనగిరి జిల్లాలోని మోటకొండూరు, యాదగిరిగుట్ట, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, ఆత్మకూర్ (ఎం), చౌటుప్పల్ రూరల్, ఆలేరు, విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# అమిత్‌షాను పదవి నుండి తొలగించాలి

## శంకర్‌నాయక్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలోని డీఈఓ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అమిత్ షాకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి జేసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోడీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమ నేత రాహుల్ గాంధీ కూడా అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్లో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించిన అమిత్ షాను ఇప్పటికైనా మంత్రి పదవి నుంచి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో దేశంలో పాలన నడుస్తుందని, తెలంగాణ రాష్ట్రం కూడా అంబేద్కర్ రాజ్యాంగంతోనే ఏర్పడిందని పేర్కొన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, అణగారిన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడ్డారని అన్నారు. ఆయన ఏ ఒక్క జాతికో... కులానికో నాయకుడు కాదని... అందరివాడని అన్నారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, ఎండి ముంతాజ్, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి శ్రీనివాస్, కిన్నెర అంజి, సురిగి వెంకన్న, జూలకంటి సైదిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడస్వామి, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జ రమేష్ యాదవ్, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి,మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక అంజయ్య, పెరిక మహేష్, వడ్డేపల్లి కాశీరాం, చింత గోపాల్, పాదం అనిల్, దాసరి శంకర్, దండంపల్లి పరశురాం, ప్రసాద్, విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కలిపి 42 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం పోలింగ్ కేంద్రంగా ఈ పాఠశాల ప్రతిసారి జరిగే స్థానిక, ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికలలో 31,33 వ బూత్‌ల పోలింగ్ కేంద్రంగా ఉన్నది. ఈ పాఠశాల ఎన్నికల సమయాలలో కౌన్సిలర్ల దగ్గర నుండి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులంతా కూడా ఈ పాఠశాల సందర్శించిన వారైనప్పటికి ఇక్కడ ఉన్న సమస్యలను ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయం. ఎన్నికలు వచ్చినప్పుడే తప్ప మిగతా సమయాల్లో తమ గురించి కానీ తమ పిల్లల భవిష్యత్తు గురించి కానీ ఏ నాయకులు ఆలోచించరని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే క్రమంగా విద్యార్థుల శాతం తగ్గి పాఠశాల మూతబడి నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద విద్యార్థులు చదివే పాఠశాలపై అధికారులు గానీ, పాలకులు గానీ ప్రభుత్వం గానీ రెండు దశాబ్దాలుగా పట్టించుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు ఎలా అభివృద్ధి చెందుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల చుట్టూ ప్రహారీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారు. ప్రహారీలతో పాటు తరగతి గదుల చుట్టూ కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరగడంతో విష పురుగులు సంచారం అధికంగా ఉంది. పాఠశాలకు ప్రహారీగోడ నిర్మించి పాఠశాల అభివృద్ధికి అధికారులు,నాయకులు సహకరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గుండు లక్ష్మయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ ః మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన మునగోటి మారయ్య సోమవారం తెల్లవారు జామున అనారోగ్య కారణాల వలన మృతి చెందారు. విషయం తెలుసుకున్న చికటిమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుండు లక్ష్మయ్య గౌడ్ మునగోటి మారయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మునగోడు ఎమ్మెల్యే ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాలని తన వంతుగా రూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధగొని రాములు, పగిళ్ళ ఆయోధ్య, షేక్ ముస్తఫా, బోయపల్లి యాదగిరి, చింతల భిక్షం, అనంత రమేష్, పాలకూరి ప్రసాద్, కోంపెల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ తప్పులు లేకుండా రూపొందించాలి

(మొదటిపేజీ తరువాయి)

జాగ్రత్తగా చేయాలని, అదేవిధంగా గత సంవత్సరం గుర్తించిన చనిపోయిన అన్ని కేసులను ఎన్నికల ప్రకటన వల్ల తొలగించలేకపోయామని అలాంటివి ఈ విడత పూర్తిగా తొలగించాలన్నారు. ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు వచ్చినట్లయితే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరిం చాలని, చనిపోయిన కేసుల తొలగింపు పై మరింత దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారులో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు, డిఆర్‌ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణ, తదితర అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు, 7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్‌ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్.రమణారెడ్డి, వై.అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# నాటు సార తయారీదారుల పై ఉక్కు పాదం

## వింజమూరులో 60 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

## నాంపల్లి ఎక్సైజ్ సైదులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు తండాలో నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు చేసి 60 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు నాంపల్లి ఎక్సైజ్ సిఐ సైదులు తెలిపారు. సోమవారం మండలంలోనీ తండాలలో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా బెల్లం అమ్మిన, ఎలాంటి ముడి సరుకులు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎక్సైజ్ సిబ్బంది, అశోక్ కుమార్, నాగరాజు, జానీ, నాగేశ్వరరావు, జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మోత్కూరును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావుకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రమైన భువనగిరి కి వెళ్లాలంటే 42 కి.మీ దూరంలో ఉందని, అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవి కాల్వ ప్రజలకు సుమారుగా 70 కి.మీ. దూరంలో ఉందన్నారు. ప్రజల సౌలభ్యం కొరకు గత ప్రభుత్వం 5 మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన మండలంగా మోత్కూరు ఉందని తెలిపారు. ప్రజల సౌలభ్య పరిపాలన నోచుకోవాలంటే అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు (ఎం), మోటకొండూరు మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్ చేయ వల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన వెంట బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, జయప్రకాష్ తదితరులు ఉన్నారు.

# కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) జిల్లా అధ్యక్షులు గోరిగె సోములు అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిని ప్రకటించాలని, జిల్లాలో ఈసీఎల్ డిసిఎల్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డులో అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. లేనిచో కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు వంగాల మారయ్య, పట్టణ అధ్యక్షుడు ఎస్కే శ్రీను, ఆనంద్, రుద్రవెల్లి నర్సింహా, నాగరాజు, అనిత, భాగ్య పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి

భువనగిరి, మేజర్‌న్యూస్ : మాజీ భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఆకవరం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర పి.వి జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదైనా ఒక జిల్లాకు పి.వి నరసింహ రావ్ పేరును పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దానం రామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరావు, బిజెపి నాయకులు రామ్మోహన్ రావు పట్టణ మాజీ అధ్యక్షులు పాలెం రామకృష్ణ, ఎన్‌విడి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్య శర్మ,మంచన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిక అండగా ఉంటాం

## కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదురే విజేయందర్ రెడ్డి



మునుగోడు.మేజర్ న్యూస్.ః ఆపదలో ఉన్న వారకి అండగా ఉంటాం అని కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదురే విజేయందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల శోఖరాణి అనారోగ్య కారణాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం రాత్రి శోభరాణి పార్థివ దేవాన్నీ సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి తమ వంతు సహాయంగా రూ.15000 ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నల్గోండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్థి లింగయ్య, మొగుదాల శివ, జీడిమాడ్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రలోభాలకు లబ్ధిదారులు మోసపోవద్దు

## బిజేపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు.మేజర్ న్యూస్.ః ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రలోభాలకు లబ్దిదారులు మోసపోవద్దనీ బిజేపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుంది అన్నారు. లబ్దిదారులను ఎంపిక చేసే అధికారం ఇందిరమ్మ కమిటీలకు లేదన్నారు. యావత్ తెలంగాణరాష్ట్ర మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబుల్ బెడ్ రూం ఇళ్ల లేదా ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసేది మేమే అని అమాయక పేద ప్రజలను మభ్యపెట్టి మాములు వసూలు చేసే పర్వం జరిగే అవకాశం ఉందని వాపోయారు. కమిటీలకు ఎలాంటి చట్టబద్ధత లేదన్నారు. ఇందిరమ్మ కమిటీలపై బిజేపి శాసనసభపక్ష నేత మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగానే తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని అదేశిందన్నారు. ఏ మాత్రం అవకతవకలు జరిగిన బిజేపి పార్టీ ప్రజల పక్షాన పోరాటానికి సిద్దంగా ఉందన్నారు.

# సమాజానికి భారతదేశ చరిత్ర అత్యంత ఆవశకం

## పసుపులేటి నరేంద్ర కృష్ణ

చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో భారత్ వికాస్ కోమరం భీమ్ శాఖ ఆధ్వర్యంలో భారత్ కో జానో కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలు కోమరం భీం బ్రాంచ్ శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొమరం భీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు క్విజ్ నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత్ వికాస్ పరిషత్ దక్షిత ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ హాజరై మాట్లాడుతూ భారతదేశం గురించి నేటి విద్యార్థులలో తక్కువ పరిజ్ఞానం ఉందని అందుకే ప్రతి



సంవత్సరం భారత్ కో జానో పేరు మీద విద్యార్థులలో దేశభక్తి భారతదేశ చరిత్ర అవగాహన పెంచడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్, పార్టిసిపేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపల్ సిలివేరు, శ్రీనివాస్, కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తజన రంజకంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు,సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవంలో నిజామాబాద్ వాస్తవ్యులు శ్రీ కందకుర్తి ప్రవీణ్ కుమార్ జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన




నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్ కెయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఏఐకెఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, గీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు, నాయకులు బత్తుల జనార్ధన్ గౌడ్, గజ్జల కృష్ణారెడ్డి, తొట్ల అచ్చయ్య, సామ వెంకట్ రెడ్డి, గాజుల జానయ్య, మున్న మహేష్, జటంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే, మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

## ఎంపీడీవో సునీత







నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి, చిల్పకుంట్ల గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిర సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూను తప్పక పాటించాలని సూచించారు.అనంతరం నర్సరీని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై అధికారులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్‌కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనాతన 108 అంబులెన్స్‌లు మంజూరు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో కవల పిల్లల ప్రసవాలు నిర్వహించ వద్దని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు, లేదా ఏరియా ఆసుపత్రులకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,



డి సి హెచ్.ఎస్ మాతృ నాయక్‌లకు సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. కాగా సోమవారం (83) మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు. ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు, పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరవీందర్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వము వైద్య రంగానికి పెద్దపీట

## 108 అబులెన్స్ వాహన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,108 అబులెన్స్ వాహనాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని వైద్య అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు పాత బడిపోవడంతో తరచుగా మొరాయిస్తుండడం వలన అత్యవసర సేవలను అందించలేకపోవడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సేవలందించేందుకు కొత్త వాహనాలను విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, పిఎసిఎస్. చైర్మన్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహా రెడ్డి, కాసారపు శ్రీను, నర్సింహా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్, మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి, గుండ్లపల్లి నర్సింహా రెడ్డి, పుల్సింగ్, పురుషోత్తం రెడ్డి,రాములు, కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, కట్ట మహేష్, దాసరి రాజు, భైకం. రాములు, మెండ వెంకటయ్య, శేఖర్, గోవింద్ రవి, డాక్టర్ శ్రీదేవి, ప్రభుత్వ దావకాన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## కేజీకెఎస్ జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మికుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కల్లుగీత కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 30,100 కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి కాళ్లు, చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందని, సంవత్సరానికి సుమారు 60 మంది చెట్టుపై నుండి జారిపడి చనిపోతున్నారని, ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని అన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఇవ్వాలని, గీతా కార్మికుడైన భర్త చనిపోయిన గీత కార్మికునికి వచ్చే పెన్షన్‌ని అతని భార్యకు వర్తింపజేసి అతని కుటుంబానికి చేయూతనిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, సొసైటీ అధ్యక్షులు బూడిద మల్లయ్య, బీస్ రామచంద్రయ్య, గాజపోయిన జనార్ధన్, చామకూరి రమేష్, సంపట సుదర్శన్, తొట్ల అచ్చాలు, పబ్బతి వెంకన్న, తొనుకునూరి చిన్న లింగయ్య, తొనుకునూరి చిన్న సైదులు, తోనుకూనూరి ఉప్పలయ్య, మారగాని వెంకటయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య కృషితోనే ఆలేరు సస్యశ్యామలం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోటే సిద్ధులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితోనే ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం అయిందని మోట కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటే సిద్ధులు అన్నారు. వర్షాలు లేని సమయంలో కూడా నియోజకవర్గంలో 120 చెరువులకు పైగా గోదావరి జిల్లాలతో నింపిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకే దక్కుతుందని అన్నారు. తపాస్ పల్లి నుంచి నీళ్లు తెప్పించిన ఘనత ఐలయ్యేదేనని అన్నారు. గతంలో ఎప్పుడు ఇంత అభివృద్ధి జరగలేదని అన్నారు. కరోనా సమయంలో కూడా ఆయన తన సొంత డబ్బులతో తన పొలంలో పండించిన పంటతో పేద ప్రజలను ఆదుకున్నారని అన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ వారికి బియ్యం, నిత్యవసర సరుకులు అందించారని అన్నారు. కొందరునాయకులు తమ సొంత స్వార్థం కోసం పనిచేస్తుంటారని, కానీ బీర్ల ఐలయ్య నిత్యం ప్రజల కోసం, పేదల కోసం పాటుపడుతున్నారని అన్నారు. ఆలేరు నియోజ కవర్గ ప్రజల సేవ కోసం బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. వాటర్ క్యాన్లు పంపిణీ, మంచినీటి కోసం వాటర్ ఫిల్టర్లు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారని అన్నారు. అదేవిధంగా యాక్సిడెంట్ గురైన వారిని సురక్షితంగా హాస్పిటలకు సకాలంలో తీసుకెళ్లి వారి ప్రాణాలను కాపాడిన ఘనత బీర్ల ఐరయ్యకే దక్కుతుందని అన్నారు. నియోజక వర్గంలో గంధమల్ల ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్న ఘనత ఐలయ్యకు దక్కుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ ంలో నెలకొన్న తాగు, సాగునీటి ఎద్దడి తీరిపోతుందని అన్నారు. బీర్ల ఐలయ్య నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని అన్నారు. ప్రజల మధ్య ఉంటున్న ఏకైక నాయకుడు ఐలయ్య అని అన్నారు. అందుకే ఆయనకు ప్రజల మద్దతు అద్భుతంగా ఉందని సుమారు 50 వేల మెజార్టీతో గెలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి నిరంతరం అందేలా బీర్ల ఐలయ్య కృషి చేస్తున్నారని మోటే సిద్దులు అన్నారు.

# స్పటిక లింగానికి పూజలు నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# ఆలయంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటు వంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా 8వ రోజు "కీళ్'వానం వెళ్ళెన్ఱు ఎరుమై శిఱువీడు.. ఆవావెన్టారాయ్?ం దరుళేలోరెంబావాయ్" గోదాదేవి ఒక గోపికను నిద్ర లేపి శ్రీ కృష్ణుడిని చేరడం కోసం వారి గోష్టిలో కలవ మని చెబుతుంది. తూర్పు దిక్కున తెల్లవారుతుంది, గేదెలు మెతకు నలుదిక్కున వెళ్తున్నాయి. తోటి గోపికలు శ్రీ క్రుష్ణుడు రావడానికి ముందుగానే అక్కడకి చేరాలి అని కుతూహలంగా ఉన్నారు. కేసి అనే రాక్షసుడిని, చానూర ముష్టికాదులను చీల్చిన వారి సన్నిధికి పోతే మనసులను కటాక్షిస్తాడు అని గోదా దేవి ఈ పాశురంలో చెప్పటం జరిగినది.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని శ్రీ చైతన్య టె క్నో పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో వచ్చి అందరిని అలరించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అందరి పట్ల ప్రేమ,దయ స్నేహ భావాలు కలిగి ఉండాలన్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, ప్రియాంక, సంధ్యా, ఉపాధ్యాయులు మమత, నందిని,లక్ష్మి,సునిత,విద్యార్థులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** మండల కేంద్రంలోని లక్ష్మి వెంకటేశ్వర ఫంక్షన్ హాలు లో సోమవారం



ప్రభుత్వం తరఫున సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మందుల సామిల్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సైదులు, అధికారులు పాస్టర్లు క్రిస్టియన్లు పాల్గొన్నారు.

***మునుగోడు :*** యేసు ప్రభువు కృప వలన అందరూ ప్రేమానురాగాలతో కలిసి మెలిసి



ఉండాలనీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏసు ప్రభువు ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండి అందరు సుభిక్షంగా ఉండాలన్నారు. మళ్లీ క్రిస్మస్ పండుగ వరకు ఏసు ప్రభువు కృప వలన మునగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రికి పదవి రావాలని మునుగోడు ప్రజలందరూ ఆకాంక్షించున్నారని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదద, సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసీల్దార్ ఏమ్. నరేందర్, ఇంచార్జీ ఎంపీడీవో విజయ్‌భాస్కర్, మునుగోడు నియోజకవర్గ పాస్లర్స్ అధ్యక్షుడు పొగుల విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు సీసీఐ కేంద్రాలు బంద్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని సీసీఐ కేంద్రాలలో రెండు రోజులపాటు బుధవారం క్రిస్మస్, గురువారం బాక్సింగ్ డే సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు ప్రకటించినందున రైతులు ఎవరు సీసీ కేంద్రాలకు పత్తిని తీసుకురావద్దని మాల్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి శుక్రవారం యధావిధిగా కార్యకలాపాలు ఉంటాయని అన్నారు.

# బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, బిజెపి మండల కార్యదర్శి గంగదేవి విజయ్ అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో గంగాదేవి విజయ్, భువనగిరి జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆధ్వర్యంలో బిజెపి గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని ,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి నుండి ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు సర్పంచులు లేక గ్రామంలో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని గుర్తు చేశారు. కమిటీ అధ్యక్షులుగా మక్తాల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మక్తాల వెంకటేష్, శ్రీనివాస్, శశిధర్, మధుసూదన్, శివప్రసాద్, తదితరులు ఎన్నికయ్యారు.

### జనవరి 1 నుండి

# ఏపీజీవీబీని తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

### ఈనెల 28 నుండి 31 వరకు బ్యాంకు సేవలు నిలిపివేత



భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : జనవరి 1,2025 సంవత్సరం నుండి ఏపీజీ వీబీగా ఉన్న గ్రామీణ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్చనున్నట్లు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ బండారు బాలకృష్ణ తెలిపారు. సోమవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బ్యాంకు శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు పేరు మార్పుల నేపథ్యంలో డిసెంబర్ 28 నుండి 31 తేదీలో బ్యాంకు సేవలు పూర్తిగా నిలిచి పోనున్నాయని ఆయన తెలిపారు. కాగా ఈ నేపథ్యంలో ఏటీఎం, యూపీఐ మొబైల్ బ్యాంకింగ్‌లో కూడా పనిచేయవని ఆయన తెలిపారు. తిరిగి జనవరి 1, 2025 సంవత్సరం నుండి తిరిగి బ్యాంకు సేవలు కొనసాగుతాయని ఆయన అన్నారు. కాగా బ్యాంకు సేవలను సాంకేతికపరంగా మరింత మెరుగుపరిచేందుకు ప్రక్రియను కొనసాగిస్తున్నామని ఈ నేపథ్యంలో ఖాతాదారులు ఈ ప్రక్రియకు సహకరించగలరని ఆయన కోరారు.

# దేవాలయానికి ఇత్తడి దివిటీల బహుకరణ

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయానికి ముడుంబై పురుషోత్తమ చార్యుల జ్ఞాపకార్థం వారి సతీమణి ముడుంబై లక్ష్మి రెండు ఇత్తడి దివిటీలను సోమవారం అందచేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు అంజయ్య,హరీష్‌కుమార్, కవిత,నరసింహారావు, కృష్ణప్రసాద్, హనుమంత రావు,ఈవో లక్ష్మణ్‌రావు,అర్చకులు హరీష్‌కుమార చార్యులు, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# టైం స్కూల్ విద్యార్థిని నెట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



హలియా, మేజర్‌న్యూస్ : జాతీయస్తాయి స్థాయి నెట్ బాల్ పోటీలకు టైం స్కూల్ విద్యార్థిని ఎంపిక ఈ నెల 26,27,28,29 తేదీలలో చ్చట్టిసగార్ రాష్టంలో కోర్బ జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ జెట్టు నుండి టైం స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నా సముక్త ఎంపిక కావటం జరిగింది. రాష్ట్ర స్థాయిలో నవంబర్ నెలలో 8,9,10 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచ్చినందుకు గాను జాతీయస్తాయిలో ఎంపిక కావటం జరిగింది ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ నులక రవీందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి కత్తి కోటిరెడ్డి పి.ఈ.టీలు విద్యార్థిని అభినందిచటం జరిగింది.

# ప్రభుత్వము వెంటనే న్యాయం చేయాలి

### శ్రీ హాతిరామ్ బవోజీ పరిరక్షణ కమిటీ సభ్యులు

### వెంటనే తిరుపతిలో ట్రస్ట్ ఏర్పాటు చేయాలి

### బంజారాల ఆత్మగౌరవాన్ని కాపాడాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో బంజారాల ఆత్మ గౌరవాన్ని గుర్తించాలని, హాథిరాం బావోజి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని, టిటిడి పాలక మండలిలో బంజారాలకు అవకాశం కల్పించాలని, టీటీడీ మఠంలో బంజారాలకు ఉచిత వసతి కల్పించాలని, శ్రీ హాథిరామ్ బావాజీ వారి ఆస్తులకు రక్షణ కల్పించి అభివృద్ధి చేయాలని ప్రధాన డిమాండ్స్‌తో శ్రీ శ్రీ శ్రీ స్వామి హాథిరాం భావోజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ నాయకులు, మంత్రి నాదెండ్ల మనోహర్‌ని తెనాలి పార్టీ కార్యాలయంలో కమిటీ సభ్యులతో కలవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ బావోజీ మహారాజ్, అశోక్ రాథోడ్, లక్పతి నాయక్, భూక్య నాయక్, శివ నాయక్, బాబునాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రతిభకు ప్రశంస



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థి పవన్ సూర్యను ప్రధానోపాధ్యాయులు సోమయ్య, సహ ఉపాధ్యాయులు ప్రశంసించారు.అనంతరం పవన్ సూర్యకు సీడీఓటి కంపెనీలో జాబ్ చేస్తున్న చిట్యాల రాంబాబు తన గురువు వెంకన్న ద్వారా 2000 రూపాయలు బహుమతిని అందించగా గణిత ఉపాధ్యాయులు వెంకన్న 2000 రూపాయలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చారి తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇల్లు స్వాధీనం చేయాలి

### తుమ్మల వీరారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మౌలిక సదుపాయాలు కల్పించకుండా శిథిలావస్థకు చేరాయని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల లేని పేదల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి అందులో నుండి వీడియో కెమెరాలలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వారికి వెంటనే స్వాధీనపరచకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కిరాయి ఇండ్లలో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరకుండా పేదలకు స్వాధీనపరిచి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. మౌలిక సదుపాయాల కు కావలసిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 26 నాటికి లబ్ధిదారులకు స్వాధీరపరిచే విధంగా  ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఫిబ్రవరి మొదటి వారంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మేమే స్వాధీనం చేయిస్తామని హెచ్చరించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ గా సీపీఎం పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్‌తో పాటు 19మంది తో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ధర్నా అనంతరం జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ ,కోట్ల అశోక్ రెడ్డి, గుండాల నరేష్, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, గంజి నాగరాజు, మారగోని నగేష్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ లబ్ధిదారులు లతీఫ్ సుజాత శ్రీనివాస్ జహంగీర్ గణేష్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 2న సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ జై నరసింహారావు కోరారు. సందర్భంగా సోమవారం ప్రైవేట్ ఉపాధ్యాయుల గౌరవ సన్మాన సభ పోస్టర్ ను జిల్లా కన్వీనర్ నరసింహారావు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కొరకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి, ప్రైవేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ ఆరోగ్యశ్రీ కార్డు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల లో ప్రైవేటు టీచర్లకు రిజర్వేషన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి గౌరవ సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బెజ్జంకి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షర్టు రమేష్, నాగమణి, మధు, ఉదయ్ పాల్గొన్నారు.

### కెఆర్ఆర్ జూనియర్ కళాశాలలో

## విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం



కోదాడ, మేజర్‌న్యూస్ : కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో ఆత్మీయ సమ్మేళనం సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రమణారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని, ప్రతిరోజు కళాశాలకు వచ్చినట్లయితే 100 ఉత్తీర్ణత సాధిస్తామని అన్నారు. విద్యార్థుల చదువు, వారి ప్రవర్తనను తల్లిదండ్రులు లెక్చరర్స్‌ని అడిగి తెలుసుకోవచ్చు అని అన్నారు. ప్రతి విద్యార్థికి 75 శాతం హాజరు తప్పనిసరి అని అలా అయితేనే హాల్ టికెట్స్ వస్తాయని, ఎట్టి పరిస్థితులలోనూ విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్‌ఫోన్‌ని ఇవ్వవద్దని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణలో అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ పెట్టాలన్నారు. కళాశాలలో సిలబస్‌తో పాటుగా విద్యార్థికి జనరల్ నాలెడ్జికి సంబంధించిన బిట్స్ చెబుతూ, ప్రతివారం క్విజ్ కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. కళాశాలలో అదనంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాలలో విద్యార్థులకు అవగాహన కలగజేస్తున్నట్లు కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.లక్ష్మయ్య, ఆర్.పిచ్చిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, యం.ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత భాస్కర్‌కు సన్మానం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః భారత ప్రభుత్వం ప్రకటించిన ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న అంత ర్జాతీయ డప్పు కళాకారుడు అందె భాస్కర్‌ను సోమవారం మండలంలోని కీతవారిగూడెంలో తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా



ప్రధాన కార్యదర్శి రాంసైదులు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలివాడలో పుట్టిన డప్పుకు ప్రతిష్ఠాత్మక ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం భాస్కర్ అందుకోవడం డప్పుకు దక్కిన గౌరవం అన్నారు. డప్పును ప్రపంచ వేదిక మీద పరిచయం చేయాలనే ఆశయంతో డప్పు పుట్టుక దాని చరిత్ర మీద పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పొందారని అన్నారు. కేంద్ర సంగీత అకాడమి 1954లో ఏర్పడిన నాటి నుండి అనేక వాయిద్య కళాకారులకు ఈ అవార్డు లభించిన  డప్పు వాయిద్యానికి భాస్కర్ కృషి వలనే వచ్చిందన్నారు. డప్పు ఒక మాదిగ కులానికే సంబంధించినది కాదని మానవ పుట్టుక చావు వరకు ఎనలేని పాత్ర కలిగి ఉందన్నారు.కార్యక్రమంలో పిడమర్తి అంజి, పల్లెపంగు  నాగరాజు, అమరారపు సతీష్, జిలకర రామస్వామి, బచ్చలకూరి నాగశేఖర్, తక్కెళ్ల నాగార్జున, రణపంగ శ్రవణ్, మధు, నందిపాటి నరహరి, పిడమర్తి సాయి, గోపాల్‌దాస్, హుస్సేన్, శ్రీకాంత్, సాయి, సందీప్,సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రైతుల దినోత్సవ వేడుకలు




గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి కెవికె నందు ప్రపంచ రైతుల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ  నిర్వాహకులు మరియదాస్ మాట్లాడుతూ రైతులు సేంద్రీయ ఎరువులు, జీవ సంబంధ పురుగు మందులు, పచ్చిరొట్టె, జీవన ఎరువులు ఉపయోగించాలన్నారు. హానికరమైన  పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. గిడ్డంగులలో ఉండే నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి దాని ద్వారా రైతులు ఎలా లబ్ధి పొందవచ్చు అనే విషయాలను  తెలియజేశారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త కేవలం ఒకే రకమైన పంటలు వేసుకోకుంగా సమగ్ర వ్యవసాయ విధానానలు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. రైతులు ధాన్యం నిల్వల్లో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చని లేకుంటే 10 నుండి 30శాతం ధాన్యం చీడ పురుగులు, ఎలుకల వలన నష్టం వాటిల్లుతుందన్నారు. ధాన్యం నిల్వపై ప్రతి ఒక్కరు సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ఇంచార్జి డి.నరేష్, శాస్త్రవేత్తలు ఆదర్శ్, సుగంధి, నరేష్, రైతులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేయూత ఫించన్లు సకాలంలో పంపిణీ చేయాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో చేయూత ఫించన్లను సకాలంలో పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా ఇంఛార్జి కుర్ర గోపి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫించన్లు సకాలంలో రాక వృద్ధులు,వితంతవులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫించన్‌దారుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో ఫించన్లు పంపిణీ చేయాలని లేనియెడల తమ సంఘం  రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన  కార్యక్రమాలు చేపడుతామన్నారు.వికలాంగులకు మేనిఫెస్టోలో కాంగ్రెస్  ప్రభుత్వం రూ.6వేల ఫించన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో గుర్రం నరేష్‌రెడ్డి, నాయకులు నరసింహులు,శివ,శశి పాల్గొన్నారు.



# అమిత్ షా వ్యాఖ్యల పై నిరసన



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో కమ్యూనిస్టు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా కించపరిచేటట్లు మాట్లాడడం సరైనది కాదు అని అన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్టారెడ్డి, రాగిరు కృష్ణయ్య, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్, మండల నాయకులు దాసు, బోయ యాదయ్య, మల్లేశ, స్వామి, దశరథ, సప్పిడి శ్రీనవాస్ రెడ్డి, తడక మోహన్, శ్రీనివాస్, నందీశ్వర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా అంబేద్కర్ పై అనుచిత



వాఖ్యలు చేసి, విద్వేషాలకు కారణమైన అమిత్ షా ను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సోమవారం అమిత్ షా వాఖ్యాలను ఖండిస్తూ ఆయన దిష్టి బొమ్మ ను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందుత్వ బావాజాలాన్ని ప్రజల్లో నింపే దానికోసం ఇప్పుడు దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే కుట్రలో భాగంగానే అమిత్ షా భారత రాజ్యంగ నిర్మాతను కించపరిచే లా, దేశప్రజలను అవమానించే లా, పార్లమెంట్‌లో నిస్సిగ్గుగా మాట్లాడారని విమర్శించారు. విద్వేషాలకు కారకుడైన అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపెల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, లక్ష్మణ్, వెండి యాదగిరి, రామస్వామి పాల్గొన్నారు.

# భారత భాగ్య విధాత జీవన సౌభాగ్య ప్రధాత

## మన రైతన్న మండల విద్యాధికారి గురువరావు

చౌటుప్పల్.మేజర్ న్యూస్.: భారత భాగ్య విధాత. జీవన సౌభాగ్య ప్రధాత. మన రైతన్న అని మండల విద్యాధికారి గురువరావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగోండ రోడ్డు నందుగుల శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ రైతుల దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను గౌరవిస్తూ రైతులను సన్మానించారు. విద్యార్థులు రైతుకు సంబంధించిన పలు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గురువారావు హాజరై మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముకని అన్నారు. రైతు లేనిదే మనిషి లేడు రైతే దేశానికి రాజు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు అని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్ధంగా వ్యవసాయం చేస్తున్న రైతులే నిజమైన హీరోలని అన్నారు. ఈ కార్యక్రమాంలో రిజినల్ ఇన్చార్జ్ వెంకట్‌రెడ్డి , కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఎవో గోపి తదితరులు పాల్గొన్నారు.




# అసంఘటితతరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## – ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ,ఇతర రంగాలలో కార్మికులందరికి ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన లోకల్ రైస్‌మిల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులందరికి రూ.10లక్షల భీమా సౌకర్యం, 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5 వేల ఫించన్ ఇవ్వాలని, పిఎఫ్,ఈఎస్ఐ,బోనస్ అలవెన్స్ కల్పించాలన్నారు.అర్హులైన కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు,రేషన్‌కార్డులు అందిచేందుకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో లింగం ధనఎమూర్తి,నక్క వెంకటేశ్వర్లు,ధార వీరస్వామి, కుక్కడపు సురేష్,దాసరి వెంకటనారాయణ, శంభిరెడ్డి పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ఆర్డీవోకు వినతి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్ట వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అర్హులైన దివ్యంగులకు ఇవ్వాలని కోరుతూ పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఆకుల రాము ఆధ్వర్యంలో దివ్యాంగులు సోమవారం ఆర్డీవో శ్రీనివాసులను కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక అంగవైకల్యం కలిగిన వారికి దామాషా ప్రకారం ఇవ్వాలని వారు ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్యం వీరాంజనేయులు, ఖాదర్, పొనుగుపాటి లక్ష్మణరావు, బంటు పుల్లయ్య, వల్లెపు రామకృష్ణ, ఇస్సాక్, వల్లెపు రూపారాణి, ఆదిలక్ష్మీ, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

# ఎదిగే చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఎదిగే చిన్నారుల ఆరోగ్యంపట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఆర్డియాలజిస్ట్ అండ్ స్పీచ్ యు థెరపిస్ట్ డాక్టర్ చెవిటిపల్లి విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్‌కోర్ట్ హాల్లో రాయల్ స్పీచ్‌హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం పిల్లలతో కలిసి సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి మాట్లాడారు. రెండు సంవత్సరాల వరకు పిల్లలకు మాట రాకుంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలన్నారు. మేనరికం, గర్భిణీ సమయంలో వైరల్ ఫీవర్ జ్వరాలు వచ్చినట్లయితే పిల్లలకు పుట్టకతోనే మూగ, చెవి లక్షణాలు కొంత వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. మూగ చెవిటి పరీక్షలే కాకుండా ఆర్టిజం (హైపర్ యాక్టివిటి) మారం చేసే లక్షణాలున్న పిల్లలు కూడా చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలను మూడు నుండి ఆరు నెలల వ్యవధిలో వారిలో ఉన్న అనారోగ్య లక్షణాలను గుర్తించి వాటిని నియంత్రించేలా చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. పిల్లల ఎదుగుదలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రత్యేక అవసరాల పిల్లల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ ఆనందరావు, జునైద్, స్పెషల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సుచరిత, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యావైజ్ఞానిక 6వ మహాసభలను జయపద్రం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి చిలక రమేష్ కోరారు. సోమవారం మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల కరపత్రాలను మండల విద్యాధికారి రమణ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీలలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని చెప్పారు. మహాసభల్లో ప్రస్తుత విద్యారంగంపై జరుగుతున్న పరిణామాలపై లోతైన చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, ఉపాధ్యాయుల సమస్యలపై మేధావుల ఆధ్వర్యంలో చర్చిస్తారని చెప్పారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్, విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, సంఘం రాష్ట్ర బాధ్యులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, వెంకటనర్సమ్మ, కవిత, సత్తెమ్మ, రంగారావు, తబిత తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు విద్యార్ధులకు యోగా శిక్షణా

హుజూర్‌నగర్,మేజర్‌న్యూస్: పదవతరతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నామని అందులో భాగంగా యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి.వీరబాబు తెలిపారు.సోమవారం నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల,కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఇంచార్జి వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.అనుస్థాన యోగా వేదంత శిక్షణా ట్రస్ట్ చైర్మన్ టి.నరసింహారెడ్డి సహకారంతో పాఠశాలలో యోగా శిక్షణను నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి యోగాకు సంబంధించిన ప్రాణాయామం,యోగా మెళకువలను విద్యార్థులకు శిక్షణ ద్వారా తెలియజేశారు.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం కావాలని,యోగా చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించడంతో పాటు మనిషిని ప్రశాంతంగా ఉంచుతుందన్నారు.విద్యార్థులు పరీక్షల దృష్టి కేంద్రీకరించేలా చేస్తుంద న్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భారత స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసి 27 సంవత్సరాలకే వీరమరణం పొందిన వడ్డె ఓబన్న విగ్రహ ప్రతిష్టకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కొడిదల ప్రేమ్‌కుమార్, శివరాత్రి రవిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బ్రిటీష్ వారు మన దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశించినప్పుడు రేనాటి నరసింహారెడ్డితో వెన్నంటి పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి చిహ్నంగా జనవరి 11న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, నవీన్, గోపి, విజయ్, నాగేశ్వరరావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణితం నిజ జీవిత గమనం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకోని గణిత ప్రదర్శన శాలను మండల విధ్యాధికారి గురువారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితం ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంపై మక్కువ పెంచుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకుని ఉన్నత శిఖరాలకు చేరు కోవచ్చున్నారు. అనంతరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో ప్రవేశపెట్టిన సూత్రాలు దేశ విదేశాల్లో ఆచరణలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజినల్ ఇన్చార్జీ వెంకట్ రెడ్డి, కో ఆర్డినేటర్ రఘు, వంశీ, ప్రిన్సిపల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపి , విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయగిరి జెడ్పి హైస్కూల్ హెచ్ఎంకు, ఫుడ్ కమిటీ సభ్యులకు నోటీసులు

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పటించాకుండ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సోమవారం రాయగిరి జడ్ పై హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అండాలు, ఫుడ్ కమిటీ సభ్యులకు నోటీసులు జారీ చేశారు.భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు వండే విషయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. మద్యాహ్నం భోజనంలో సరిపడా పప్పు, కూరగాయలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారికి సరిపడా వండుతున్నారా లేదా అని అయన స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. బియ్యం మంచిగా వస్తున్నాయా అన్నం సన్నగా వస్తున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో ఎలుకలు తిరగకుండా బోన్లు ఏర్పాటు చేయాలి ఆదేశించారు. పాఠశాలలో రోజు తనిఖీలు జరుగుతూనే ఉంటాయన్నారు. బిల్లులు పెండింగ్ ఉన్నవని హెడ్మాస్టర్ తెలుపగా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యాశాఖ అధికారితో మాట్లాడి పెండింగ్ లో ఉన్న బిల్లులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులతో కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించి మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో

# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# ఎక్కువగా కొత్త ఓట్లు నమోదైన, తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈఆర్ఓలు పరిశీలించాలి

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః ఎక్కువగా ఓట్లు నమోదైన పోలింగ్ కేంద్రాలు, ఎక్కువగా ఓట్లు తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈఆర్ఓలు పరిశీలించి ఎక్కువ నమోదు కావటానికి గల కారణాలు తెలుసుకోవాలని రోల్ అబ్జర్వర్, బిసి వెల్ఫేర్ కమీషనర్ బి బాలమాయ దేవి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరము నందు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి రోల్ అబ్జర్వర్, బిసి వెల్ఫేర్ కమీషనర్ బి బాలమాయదేవి స్పెషల్ సమ్మరి రివిజన్ 2025పై జిల్లాలోని ఈఆర్ఓలతో, ఏఈఆర్ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లు మరణ ధృవీకరణ పత్రం ద్వారా గానీ వారి కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ తీసుకొని గాని తొలగించాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి ఎపిక్ కార్డులు పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సూపర్ చెకింగ్ ఫారంలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఫోటోలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజక వర్గాల పరిధిలో 1205 పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 5,15,617 అలాగే పురుషుల ఓట్లు 4,92,446 ఉన్నాయని మొత్తం 10,08,120 ఓట్లు ఉన్నాయని వాటిలో వికలాంగుల ఓట్లు 18044 ఉన్నాయని, 18-19 సంవత్సరాల వారివి 20664 ఓట్లు ఉన్నాయని వివరించారు. 85 సంవత్సరాలు పైబడిన వారు 7357 మంది ఉన్నారని అన్నారు. జిల్లాలో 1205 బియల్ఓలు, 121 సూపర్‌వైజర్లు విధులు నిర్వహిస్తున్నారని, లింగ నిష్పత్తి 1045 ఉన్నదని, ఓటర్ జనాభా నిష్పత్తి 755 గా నమోదు అయినదని తెలిపారు. జిల్లాలో నవంబర్ 9, 10, 23



అలాగే 24 తేదీలలో నాలుగు స్పెషల్ క్యాంపెనింగ్ డేలు నిర్వహించడం జరిగిందని వాటి ద్వారా ఫారం-6 లు 216, ఫారం-7 లు 43, ఫారం-8 లు 129 మొత్తం 388 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఫారం 6,7,8 లకు 15,726 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 12,916 ఆమోదం తెలపటం జరిగిందన్నారు. అలాగే 2761 తిరస్కరించటం జరిగిందని, మిగిలిన 49 దరఖాస్తులు విచారణలో ఉన్నట్లు వివరించారు. ఓటర్ల జాబితాపై పలుమార్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని, మరణించిన వారి ఓట్లు డెత్ సర్టిఫికెట్ ద్వారా గాని, కుటుంబ సభ్యుల అనుమతితో గాని తొలగిస్తామని, ఎక్కువ ఓట్లు నమోదైన అలాగే తొలగించిన పోలింగ్ కేంద్రాల ఓట్లను పరిశీలన చేస్తామని, సూపర్‌చెక్ ఫారంలు త్వరగా పరిష్కరిస్తామని, ఎపిక్ కార్డులు జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి పంపిణీ చేస్తామని రోల్ అబ్జర్వర్‌కి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్‌డిఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు, వేణు, తహశీల్దార్‌లు, ఎలక్షన్ డిటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ హాస్టల్లో మెనూ తూచా అమలు చేయాలి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి.బాలమాయాదేవి

నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో



ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను తు.చా.తప్పకుండా అమలు చేయాలని, వసతి గృహాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి.బాలమాయ దేవి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని, బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదులను, డైనింగ్‌ను, స్టోర్ రూమ్‌లను, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురుగులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు. కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియాను చూశారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని బాగా వండుతున్నారా ? అని అడిగారు. సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం,మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని, మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు. అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆక్కడ వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేస్తున్నారని? మధ్యాహ్నం భోజనం ఏం తిన్నారని? ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడిగి తెలుసుకున్నారు. వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలని ఈ సందర్భంగా చెప్పారు. ఆదివారం అందరికీ సరిపోయిన విధంగా అల్పాహారం పెడుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ చెకప్ గురించి అడిగారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి సంక్షేమ హాస్టల్ ఆర్‌సిఓ, వసతి గృహాల అధికారులు ఉన్నారు.

# జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆదివారం జాతీయ ఉత్తమ అవార్డుస్వీకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ను సోమవారం రాజపేట మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ మీస వెంకటేశం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట కురమ అధ్యక్షుడు వస్పరి సుధాకర్, బొందుగుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

